14th NOVEMBER 2021

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, VSP District acted as the guest of honour Inauguration of Library week and children's day celebrations at Prakash Nagar Public Library on 14th November 2021. local leaders, NSS Pos , volunteers and children participated in the programme.














## 16th NOVEMBER 2021:

Branch library , Malkapuram, vsp conducted a Seminar on Freedom “Fighters and Indian National Movement’ at Branch Library, Prakash Nagar, Malkapuram, visakhapatnam on 16th November 2021 under Library week celebrations. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, VSP District, Miss. Y. ANASUYA DEVI, PO of Unit-II and N.Nadiya NSS PO , St.Ann’s junior college participated in the programme along with Nursing students. The students and NSS volunteers spoke on “Viral Fever and Dengue” under health awareness programme. The 3rd B.A students and Nursing students participated in the quiz competition and prizes were distributed to the winners.










HEALTH AWARNESS



epaper.eenadu.net

# విజయానికి సోపానం.. పుస్తక పఠనం



సబ్బవరంలో అయ్యంకి, గాడిచర్ల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న లేబ్రేరియన్ పీవీ రమణమూర్తి తదితరులు

పెందుర్తి, పరవాడ, సబ్బవరం, న్యూస్‌టుడే: వాడచీపురుపల్లి శాఖా గ్రంథాలయంలో సోమవారం పుస్తక ప్రదర్శనను పీహెచ్‌సీ వైద్యాధికారి కనక అప్పారావు చేతులమీదుగా ప్రారంభించారు. తొలుత గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు, పాఠకులకు పలు పోటీలు నిర్వహించారు. లైబ్రేరియన్ అజయ్‌కుమార్, ఉపాధ్యాయిని వరలక్ష్మి, వి.అప్పలరాజు, పద్మ పాల్గొన్నారు. ★ విజయానికి సోపానం పుస్తక పఠనం అని సబ్బవరం పాఠశాల ఉపాధ్యాయుడు విశ్వనాథం అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠన కార్యక్రమాన్ని నిర్వహించి అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు అంజలి ఘటించారు. ★ పెందుర్తి శాఖా గ్రంథాలయాధికారి సూర్యకళ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఆడారి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పతకంశెట్టి భూలోక, విశ్రాంత ఉపాధ్యాయులు జానకిరామ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



వాడచీపురుపల్లిలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న వైద్యాధికారి అప్పారావు

**సింధియా, గోపాలపట్నం, మల్కాపురం, న్యూస్‌టుడే**: పుస్తక పఠనం ద్వారానే విద్యార్థులకు జ్ఞాన సంపద మెరుగుపడుతుందని న్యాయవాది జీకే విశ్వనాథరాజు అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రచయిత బీ.సత్యానందరావు, సెయింట్ ఆన్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ పీవో వై.అనసూయ దేవి, లేబ్రేరియన్ మోహనరావు పాల్గొన్నారు.

★ గ్రంథాలయాలకు వెళ్లే అలవాటు అలవర్చుకుంటే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని గోపాలపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అప్పారావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎన్.వి.నరసింహం పాల్గొన్నారు.



షిప్‌యార్డుకాలనీ గ్రంథాలయంలో...

★ యువత రోజువారీగా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదువుకునేలా అలవాటు చేసుకోవాలని ఆదర్శరాయల్ విద్యాలయ్ పాఠశాల ప్రిన్సిపల్ దాసరి వేణుగోపాల్ అన్నారు. గాంధీగ్రాం గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎస్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో 'పుస్తక ప్రదర్శన'ను ప్రారంభించారు.

eenadu epaper

Date : 16/11/2021 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY )
PageNo : 03

**VOICE OF REPORTERS**
6.9k ఫాలోయర్‌లు



## స్వాతంత్ర్య సమరయోధుల జీవితం.. విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

15 Nov 21 . 1:12 PM

విశాఖ స్థానిక సమాచార వాహిని: 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని, విశాఖపట్నం మల్కాపురం పారిశ్రామిక ప్రాంతంలోని శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలు, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం, క్విట్ ఇండియా ఉద్యమం, రాజ్యాంగ నిర్మాణం మొదలైన అంశాలకు సంబంధించిన పుస్తకాలను స్థానిక విద్యార్థులకు పరిచయం చేశారు.

ఈ క్రమంలో గ్రంథాలయాధికారి వియ్యపు మోహనరావు మాట్లాడుతూ "మన దేశ చరిత్రను నేటి యువతకు తెలియజేసేందుకు, గ్రంథాలయాలు శ్రమిస్తున్నాయని.. వీటిని అందరూ ఉపయోగించుకోవాలని" తెలిపారు. విద్యార్థులకు నామ మాత్రపు రుసుముతో సభ్యత్వం ఇస్తున్నామని, అలాగే విజ్ఞానాన్ని పెంపొందించే అనేక పుస్తకాలను వారికి చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈ అవకాశాని\ వారు వినియోగించుకోవాలని తెలిపారు.



ఈ పుస్తక ప్రదర్శన కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వై అనసూయ దేవి, ప్రముఖ న్యాయవాది జీకే విశ్వనాథ రాజు, కార్మిక నేత సత్యానందరావు మొదలైనవారు పాల్గొన్నారు.

dailyhunt

## మల్కాపురంలో..

**మల్కాపురం:** మల్కాపురం శాఖ గ్రందాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోదుల పుస్తకాల ప్రదర్శన అత్యంత స్ఫూర్తిదాయకంగా నిలిచిందని న్యాయవాది కాశీవిశ్వనాదరాజు అన్నారు. ఆయన శాఖ గ్రందాలయంలో పుస్తక ప్రదర్శనను సోమవారం ప్రారంబించారు. ఆదిక సంఖ్యలో విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రందాల యాదికారి వియ్యపు మోహన్, కార్మిక నేత సత్యానందం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అదికారి వై.అనసూయ దేవి తదితరులు పాల్గొన్నారు.

17th NOVEMBER 2021:

Branch Library , Malkapuram, visakhapatnam conducted Essay writing and painting competitions on 17th November 2021 under Library week celebrations. NSS volunteers of st. Ann's College participated in the competitions. Librarian presided over the meeting. Miss. E.P.S. BHAGYA LAKSHMI, DPO,NSS, VSP District supervised the programme.








54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
2021 - నవంబరు 14 నుండి 20 వరకు



నవంబరు 14 నుండి 20 వరకు




# పోటీల వల్ల సృజనాత్మకత పెరుగుతుంది...

## శాఖ గ్రంథలయాధికారి వియ్యపు మోహన్

వివిధ పోటీలలో పాల్గొనడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుందని. మల్కాపురం శాఖ గ్రంథలయాధికారి వియ్యపు మోహన్ అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ మల్కాపురం శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం విద్యార్థులకు . వ్యాసరచన, పెయింటింగ్ పోటీలను ఆయన ప్రారంభిస్తూ పోటీల వల్ల ప్రతిభ బయటకు వస్తుందని, వ్యక్తిత్వం వికసిస్తుందని అన్నారు. వివిధ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో కె సత్తిరాజు. బి సత్యానందం. కొయిలాడ బాబు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడారు.

అనంతరం "జాతీయ ఉద్యమం పై వ్యాసరచన పోటీని. స్వాతంత్య్ర సమరయోధులపై పెయింటింగ్ పోటిని నిర్వహించారు. ఈ పోటీలలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినిలు, జాతీయ సేవా పథకం వలంటీర్లు పాల్గొన్నారు. ఇదే సమయంలో మల్కాపురం హైస్కూల్ లో "ఆజాద్ కా అమృత మహోత్సవ్" పై వ్యాసరచన. పెయింటింగ్ పోటీలను స్కూలు ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించారు. విజేతలకు ఈ నెల 20వ తేదిన ముగింపు సమావేశం లో బహుమతులను అందజేస్తారు. ఎక్కువ మంది యువతరం. విద్యార్థులు భగత్ సింగ్ చిత్రపటాన్ని గీయడం గమనించదగ్గ విషయం. పోటీలలో పాల్గొన్న వారిని భాగ్యలక్ష్మి అభినందించారు,











VOICE OF REPORTERS · 17 Nov 2021 · 3:54 pm ·

## విశాఖ మల్కాపురం శాఖా గ్రంథాలయంలో.. భారత స్వాతంత్య్ర సంగ్రామంపై వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు

విశాఖ స్థానిక వార్తా వాహిని: 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మల్కాపురం పారిశ్రామిక ప్రాంతంలోని విద్యార్థులకు శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంశంపై భారత స్వాతంత్య్ర సంగ్రామం అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో స్థానిక పాఠశాల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. గాంధీజీ, భగత్ సింగ్ మొదలైన స్వాతంత్య్ర సమరయోధుల బొమ్మలను అందంగా చిత్రీకరించారు. అలాగే "భారత స్వాతంత్య్ర సంగ్రామం" అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఎన్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఈపీఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ "విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందని, వారి భావ ప్రసార నైపుణ్యాలు మెరుగుపడేందుకు ఇవి ఎంతగానో తోడ్పడతాయని" తెలిపారు.



తమ విద్యార్థినుల చేత జాతీయ సేవా పథకం ప్రాముఖ్యతను చెప్పించారు. అలాగే మల్కాపురం జిల్లా ఉన్నత పాఠశాల చిత్రలేఖన అధ్యాపకులు శంకర్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.



గ్రంథాలయాధికారి శ్రీ వియ్యపు మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక నేత బి. సత్యానందరావు, రచయిత సత్యరాజు, పాత్రికేయులు కొయిలాడ బాబు తదితరులు పాల్గొని, విద్యార్థులను అభినందించారు.

dailyhunt

**19th nov 2021:**

Branch Library, Malkapuram conducted a Seminar on " Role of Women in Indian Freedom Struggle " on the occasion of Women's day under Library week celebrations on 19th November 2021. Dr. Sister Prema Kumari , principal of st. Ann's Degree college graced the occasion as chief guest. Sri GKV Raju garu, Sri B. Satyanandam garu and Sri K. Satti Raju garu graced the occasion as Guests of honour. Mohan Viyyapu presided over the meeting. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, Miss. Y. ANASUYA DEVI, PO of Unit-II Participated in the programme along with students and NSS volunteers of st. Ann's College and spoke on the occasion.













RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21
న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# జాతీయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చిన నాయకుడు గాంధీజీ

» జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి...




**ములగాడ.న్యూస్99. నవంబర్ 18 :** జాతీయ ఉద్యమం లోకి అన్ని వర్గాలను ఆహ్వానించి, వారి భాగస్వామ్యంతో దానిని ప్రజా ఉద్యమంగా మార్చిన ఘనత గాంధీజీకి దక్కుతుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి అన్నారు. పదవులను ఆశించకుండా, చెప్పింది చేస్తూ, అత్యధిక ప్రజల మద్దత్తును పొందిన ఏకైక నాయకుడు గాంధీజీ అని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మల్కాపురం శాఖా గ్రంథాలయం లో గురువారం స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తి గురించి చర్చా కార్యక్రమం, కవితాగానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... యువతరానికి జాతీయ నాయకుల గురించి వారి త్యాగాల గురించి వివరించవలసిన అవసరం ఎంతైనా ఉందనిన్నారు. సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది జి.కె.వి.రాజు మాట్లాడుతూ...గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం ప్రపంచం లోని మొదటి అతి పెద్ద ప్రజా ఉద్యమమని. ఇది చరిత్రలో అపూర్వ ఘట్టమని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న బి. సత్యానందం మాట్లాడుతూ...ప్రస్తుత నాయకులు స్వాతంత్ర్య సమర యోధులు చెప్పిన సిద్ధాంతాలను అనుసరించాలని. అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలని. ప్రజలకు జవాబు దారులుగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విధానంపై,స్వదేశీ విధానాలపై, ప్రయివేటీకరణపై, ఉద్యోగాల కల్పన పై చర్చలు, కవితా గానం జరిగాయి. సమావేశానికి గ్రంథాలయాధికారి వి. మోహన్ అధ్యక్షత వహించగా, సమావేశంలో ప్రముఖ పాత్రికేయులు కొయిలాడ బాబు. స్థానిక యువకులు నూకరాజు. నాయుడు. విద్యార్థినిలు పాల్గొన్నారు. అనంతరం చర్చలు ఆసక్తికరంగా సాగాయి.



VOICE OF REPORTERS · 19 Nov 2021 · 9:42 am

## గాంధీజీ, నేతాజీ సేవలు మరువలేనివి: భారత స్వాతంత్ర్యంపై మల్కాపురం శాఖా గ్రంథాలయంలో కవిసమ్మేళనం, చర్చా గోష్టి

**విశాఖ స్థానిక వార్తా వాహిని** : 54 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విశాఖ మల్కాపురం శాఖా గ్రంథాలయంలో 'భారత స్వాతంత్ర్యం' అనే అంశంపై కవి సమ్మేళనం, చర్చా గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ ఈపిఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ "భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అన్ని వర్గాల ప్రజలను తనదైన శైలిలో ప్రభావితం చేసిన మహోన్నత వ్యక్తి గాంధీజీ" అని తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం అనేది చరిత్రలో నిలిచిపోయిన అతి గొప్ప ఉద్యమం అన్నారు.

dailyhunt

ఇదే కార్యక్రమంలో విశ్రాంత రక్షణ శాఖ ఉద్యోగి కరణం నూకరాజు మాట్లాడుతూ "నేతాజీ, భగత్ సింగ్ మొదలైన వారి చరిత్రలను నేటి యువత తెలుసుకోవాల్సి ఉందని, వారి నుండి స్ఫూర్తిని పొందాలని" తెలిపారు.



ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది జీకే విశ్వనాథరాజు మాట్లాడుతూ "నేటి యువతకు చరిత్రను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు విరివిగా పుస్తకాలు చదవాలని" తెలిపారు. అలాగే కార్మికనేత వి.సత్యానందరావు మాట్లాడుతూ "నేటి నాయకులు తప్పుకుండా నాటి దేశభక్తుల నుండి పాఠాలు నేర్చుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని" తెలిపారు.

ఈ కార్యక్రమంలో కవి సమ్మేళనంతో పాటు భారతీయ వ్యవసాయ విధానం, ప్రయివేటీకరణ, ఉద్యోగ కల్పన మొదలైన అంశాలపై కూడా చర్చలు జరిగాయి. గ్రంథాలయాధికారి వియ్యపు మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కొయిలాడ బాబు, నాయుడు, స్థానిక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 20th November 2022:

Branch Library, Malkapuram conducted Valedictory Function of Library week celebrations on 20th November 2021. Sister Janice, principal of st Ann's junior college graced the occasion as chief guest. Sri V Mohan, Librarian presided over the meeting , E.P.S.Bhagya Lakshmi, Y.Anasuya Devi, V.Anjali Devi, A.Sandhya Rani & N.Nadiya- NSS Pos of St.Ann's Degree & Junior colleges participated in the programme as Special invitees. The students and NSS volunteers and other local people attended the programme.



















54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
2021 - నవంబరు 14 నుండి 20 వరకు







న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**ములగాడ.న్యూస్.నవంబర్ 20** ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అన్నారు. స్థానిక మల్కాపురం ప్రకాష్ నగర్ లోని శాఖ గ్రంథా లయంలో శనివారం నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ... ప్రతిరోజు కనీసం ఒక పుస్తకం లోని ఒక పేజీ నైనా చదవడం అలవాటు చేసుకోవాలని. జ్ఞానాన్ని పెంచుకోవాలని. మార్పును ప్రభావితం చెయ్యాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది జీ.కె.వి. రాజు మాట్లాడుతూ... గత వారం రోజులుగా విజయవంతంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలని అన్నారు. ప్రజలంతా కలసి గ్రంథాలయాలను కాపాడుకోవాలని అన్నారు. సమావేశంలో బి. సత్యానందం. కె సత్తిరాజు లు గ్రంథాలయాల ఆవశ్యకత పై ప్రసంగించారు. గత వారం రోజులుగా నిర్వహించిన కార్యక్రమాల నివేదికను గ్రంథాలయాధికారి వి మోహన్ అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సరాలను విజయవంతం చేసిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి నీ ఇతర అధికారులు వై అనసూయా దేవి. అంజలి దేవి. సంధ్య, నదియాలను. సెయింట్ ఆన్స్ కాలేజీ. గ్రంథాలయాత జి శిరీషను. ప్రిన్సిపాల్ సిస్టర్ జానిస్ ను. జర్నలిస్ట్ కొయిలాడ బాబును. స్థానిక యువకులు కె నూకరాజును. ఉడతా రామారావును గ్రంథాలం సభ్యులు ఘనంగా సత్కరించారు. అదే విధంగా గ్రంథాలయ సభ్యులను.సీనియర్ సిటీజన్స్ లను భాగ్యలక్ష్మి సన్మానించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన మల్కాపురం హైస్కూలు విద్యార్థులకు. సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులకు పెద్దల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను. బహుమతులను అందించారు. గ్రంథాలయాధికారి వి మోహన్ వందన సమర్పణతో సమావేశం విజయవంతంగా ముగిసింది,

# ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



గాజువాక (విజయభాను న్యూస్) : ప్రజలు గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోవాలని సెంట్ అన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంథాలయంలో శనివారం నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తు -ప్రతి రోజు కనీసం ఒక పుస్తకం లోని ఒక పేజీ నైనా చదవడం అలవాటు చేసుకోవాలని, జ్ఞానాన్ని పెంచుకోవాలని, మార్పునప్రభావితం చెయ్యాలని అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది జి.కె.వి.రాజు మాట్లాడుతూ...

• గత వారం రోజులగా విజయవంతంగా అనేక కార్యక్రమాలను నిర్వహించానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలని, ప్రజలంతా కలసి గ్రంధా లయాలను కాపాడు కోవాలని అన్నారు. సమావేశంలో బి. సత్యానందం కె. సత్తిరాజు గ్రంథాలయాల అవశ్యకతపై ప్రసంగించారు. గత వారం రోజులుగా నిర్వహించిన కార్యక్రమాలు నివేదికను గ్రంథాలయాధికారి వి.మోహన్ అందరికి తెలియచేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి. ఎస్.భాగ్య లక్ష్మిని, ఇతర అధికారులు అనసూయదేవి, అంజలి దేవి, సంధ్య, నదియాలను, సెంటెన్స్ గ్రంథాలయ అధికారి శిరీషను, ప్రిన్సిపల్ సిస్టర్ జానీస్ ను, జర్నలిస్ట్ కొయిలాడబాబును, స్థానిక యువకులు నూకరాజును ఉడతా రామారావును గ్రంథాలయ సభ్యులు ఘనంగా సత్కరించారు.



గ్రంథాలయం సభ్యులను, సీనియర్ సిటిజన్స్ ను భాగ్యలక్ష్మి సన్మానించారు.

అనంతరం వివిధ పోటీలలో విజేతలైన మల్కాపురం హైస్కూలు విద్యార్థులు, సెంటెన్స్ కళాశాల విద్యార్థినులకు పెద్దల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను అందించారు. గ్రంథాల యాధికారి వి.మోహన్ వందన సమర్పణ తో సమావేశం విజయవంతంగా ముగిసింది.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



గోపాలపట్నంలో ఆచార్యురాలు పద్మజను సత్కరిస్తున్న దృశ్యం



ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మిని సత్కరిస్తున్న నిర్వాహకులు

**గోపాలపట్నం:** గ్రంథాలయ వారోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గోపాలపట్నం గ్రంథాలయంలో ఆంధ్రాయూనివర్సిటీ సంస్కృత సహాయ ఆచార్యురాలు దేవుల పల్లి పద్మజను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయాధికారి ఎన్‌వీ నరసింహం మాట్లాడుతూ గ్రంథాలయాలు ఎంతో మంది నిరుద్యోగులకు విజ్ఞానాన్ని అందించే దేవాలయాలుగా ఉన్నాయన్నారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నందవరపు సోములు, ప్రముఖ రచయిత దామరాజువిశాలాక్షి, ఉత్తరాంధ్ర కార్టూనిస్టుల ఫోరం ప్రతినిధులు రామశర్మ, టీఆర్ బాబు, జెన్నా, అనుపోజు అప్పారావు, గోపాలపట్నం కళాసేవా పీఠం అధ్యక్షుడు చందు సుబ్బారావు, యల్లపు చిన్న అప్పారావు పాల్గొన్నారు.

**మల్కాపరంలో...**

**మల్కాపురం:** గ్రంథాలయాలు విద్యార్థుల పాలిట దేవాలయాలని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం శనివారం మల్కాపురం శాఖా గ్రంథాలయంలో జరిగింది. కార్యక్రమానికి సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జానీస్, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా అతిథులను గ్రంథాలయాధికారి మోహన్ ఘనంగా సత్కరించారు.

సాక్షి Sun, 21 November 2021
https://epaper.sakshi.com/c/64466396

21st NOVEMBER 2021:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, VSP District Congratulated the youth who participated in Dr. B. R. Ambedkar Run at R. K. Beach on 21st November 2021 on the eve of "constitution day."









**22nd NOVEMBER 2021**

NSS, St.Ann's college & Constitution campaign forum organised Service activities at Manasu Orphanage at Simhachalam on 21st November 2021. . Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, Miss. Y. ANASUYA DEVI, PO of this college participated in the programme.


















మనసు Manasu


మనసు Manasu

RNI REGN. No.APTEL/2009/29201
Postal Registration Number VSP/249/2021-23

# విశాఖటుడే

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం.. అవినీతిపై సమరం..

WEBSITE : WWW.VISAKHATODAY.COM

# విద్య ద్వారా పేదరికాన్ని జయించాలి...






**మల్కాపురం, నవంబర్ 22, విశాఖ టుడే:** విద్యార్థులు బాగా చదువు కొని మంచి ఉద్యోగం సంపాదించి తద్వారా పేదరికాన్ని జయించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. జాతీయ సేవా పథకం రాజ్యాంగ ప్రచార వేదిక సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సింహాచలంలో ఉన్న మనసు అనాధాశ్రమంలోని పిల్లలు అందరూ ఒకరికొకరు స్నేహభావం తో మెలుగుతూ అక్క చెల్లి అన్నదమ్ములవలె కలిసిమెలిసి ఉండాలని జీవితంలో విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో పైకి రావాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బట్టలను, రైటింగ్ పాడ్స్, పెన్స్, మాస్కను, పండ్లను ఇండియన్ మారిటైం యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపు ప్రతినిధి శివకుమార్ చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వై అనసూయదేవి, హైమవ తిశ్వరి, రామారావు,కాళీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# విద్య ద్వారా పేదరికాన్ని జయించాలి

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి...



**ములగాడ.న్యూస్99.నవంబర్22:** బాగా చదువుకొని. ఉద్యోగం సంపాదించి, తద్వారా పేదరికాన్ని జయించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సింహాచలం లోని "మనసు" అనాథాశ్రమ లోని బాలికలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... ఆశ్రమం లోని పిల్లలంతా అక్క చెల్లెళ్ళల కలసి మెలసి ఉండాలని. జీవితంలో క్రమశిక్షణతో పైకి రావాలని అన్నారు. జాతీయ సేవా పథకం, రాజ్యాంగ ప్రచార వేదిక సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఆశ్రమం లో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పిల్లలకు స్టీలు కంచాలు. రాజ్యాంగ ప్రచార వేదిక ఆధ్వర్యంలో బట్టలు. రైటింగ్ ప్యాడ్స్, పెన్సిల్ సెట్స్, మాస్కు, రిబ్బన్లు, ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీ విశాఖపట్నం క్యాంపస్ ప్రతినిధి ఎం. శివకుమార్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అంతా పిల్లలతో ముచ్చటించారు. కార్యక్రమంలో మరియన్ శివకుమార్. వై అనసూయా దేవి. వై హైమవతీశ్వరి. ఉడతా రామా రావు, కాళీ ప్రసాద్ మరియు ఆశ్రమ పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల అభివృద్ధికి ముందుకు వచ్చిన యువతను ఇపీఎస్ భాగ్యలక్ష్మి అభినందించారు,

# చదువుతోనే జీవితానికి వెలుగు

**మల్కాపురం:** చదువ మనిషి జీవితానికి వెలుగు నివ్వడంతో పాటు పేదరికాన్ని జయిస్తుందని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.స్థానిక అనాథ ఆశ్ర మంలో ఉన్న చిన్నారులకు అవసరమైన పుస్తకాలు,స్టీల్ కం చాలు తదితర సామగ్రిని సోమవారం ఆమె పంపిణీ చేశారు. ఆశ్రమంలో ఉన్న ఆడ పిల్లలంతా అక్కాచెల్లెలు మాదిరిగా మెలగాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించే వరకు శ్రమించాలని సూచించారు. రాజ్యాంగ ప్రచార వేదిక, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా పిల్లలకు స్టీల్ కంచాలు, దుస్తులు, పెన్సిల్ సెట్,మాస్కులు తదితర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మరియప్పన్ .శివకుమార్,వై.అనసూయాదే వి,వై.హైమావతీశ్వరి,కాశీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**పేద విద్యార్థులకు సామగ్రి ఇస్తున్న భాగ్యలక్ష్మి**

సాక్షి
Tue, 23 November 2021
https://epaper.sakshi.com/c/64505128

FLASH NEWS

RNI No. APTEL/2015/66277

ఫ్లాష్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలుగు వార్తా పత్రిక

Website: www.flashnewsprajalakosam.com

# విద్య ద్వారా పేదరికాన్ని జయించాలి

## జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి







మల్కాపురం - ఫ్లాష్‌న్యూస్ : బాగా చదువుకుని, ఉద్యోగం సంపాదించి, తద్వారా పేదరికాన్ని జయించాలని జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సింహాచలంలోని 'మనసు' అనాధాశ్రమంలని బాలికలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆశ్రమంలోని పిల్లలంతా అక్కచెల్లెళ్లులా కలిసి మెలిసి ఉండాలని, జీవితంలో క్రమశిక్షణతో పైకి రావాలని అన్నారు. జాతీయ సేవాపథకం, రాజ్యాంగ ప్రచార వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పిల్లలకు స్టీల్ కంచాలు, రాజ్యాంగ ప్రచార వేదిక ఆధ్వర్యంలో బట్టలు, రైటింగ్ ప్యాడ్స్, పెన్సిల్ సెట్స్, మాస్కులు, రిబ్బన్లు, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్ ప్రతినిధి ఎం.శివకుమార్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అంతా పిల్లలతో ముచ్చటించారు. కార్యక్రమంలో మరియప్పన్ శివకుమార్, వై.అనసూయాదేవి, వై.హైమావతీశ్వరి, ఉడతా రామారావు, కాశీప్రసాద్, ఆశ్రమ పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల అభివృద్ధికి ముందుకు వచ్చిన యువను భాగ్యలక్ష్మి అభినందించారు.

# విద్య ద్వారా పేదరికాన్ని జయించాలి:

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి...

బాగా చదువుకొని. ఉద్యోగం సంపాదించి, తద్వారా పేదరికాన్ని జయించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సింహాచలం లోని "మనసు" అనాధాశ్రమ లోని బాలికలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... ఆశ్రమం లోని పిల్లలంతా అక్క చెల్లెళ్ళుల కలసి మెలసి ఉండాలని. జీవితంలో క్రమశిక్షణతో పైకి రావాలని అన్నారు. జాతీయ సేవా పథకం, రాజ్యాంగ ప్రచార వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆశ్రమం లో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పిల్లలకు స్టీలు కంచాలు. రాజ్యాంగ ప్రచార వేదిక ఆధ్వర్యంలో బట్టలు. రైటింగ్ ప్యాడ్స్, పెన్సిల్ సెట్స్, మాస్కు,, రిబ్బన్లు, ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటి విశాఖపట్నం క్యాంపస్ ప్రతినిధి ఎం. శివకుమార్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేసారు. అంతా పిల్లలతో ముచ్చటించారు. కార్యక్రమంలో మరియన్ శివకుమార్. వై అనసూయా దేవి. వై హైమవతీశ్వరి. ఉడతా రామా రావ్య, కాళీ ప్రసాద్ మరియు ఆశ్రమ పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల అభివృద్ధికి ముందుకు వచ్చిన యువతన భాగ్యలక్ష్మి అభినందించారు,




epaper.eenadu.net

## అనాధలకు వితరణ

ఉన్నత విద్యతో పేదరిక నిర్మూలన సాకారం అవుతుందని జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) జిల్లా పీవో భాగ్యలక్ష్మి అన్నారు. రాజ్యాంగ ప్రచార వేదిక, ఎన్‌ఎస్‌ఎస్ సంయుక్తంగా సోమవారం మనసు ఆశ్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో దుస్తులు, విద్యా సామగ్రి, పండ్లు పంపిణీ చేశారు. – న్యూస్‌టుడే, సింధియా



Date : 23/11/2021 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

## 26th nov 2021:

constitution day celebrations at st Ann's College on 26th November 2021. Sister Gisele, correspondent of the college, Sister Prema, principal of st Ann's Degree college, Sister Janice, principal of st Ann's junior college graced the occasion as chief guests. Sri Prakash Mulakalapalli attended the programme as guest of honour and presented the photo of Dr. B. R. Ambedkar. Sri Vijay Babu , Advocate graced the occasion as Special invitee. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, Miss. Y. ANASUYA DEVI, PO of Unit-I and Keerthi Co- ordinated the programme. Staff, students & NSS volunteers attended the programme.


















# రాజ్యాంగం.. పౌరులకు శిరోధార్యం



సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లో చిన్నారుల వేషధారణలు



న్యాయ వర్సిటీలో మాజీ వీసీని సత్కరిస్తున్న వీసీ

**పెందుర్తి, న్యూస్‌టుడే:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి వైకాపా గ్రామీణ జిల్లా అధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు పూలమాలలు వేశారు. పాత పెందుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

**సబ్బవరం:** సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం(డీఎస్ఎన్ఎల్‌యూ)లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ ఉపకులపతి ప్రొఫెసర్ వై.సత్యనారాయణ, ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.సూర్యప్రకాష్ పాల్గొని 'సెంటర్ ఫర్ కమర్షియల్ లాస్ స్టూడెంట్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ కె.మధుసూదనరావు, అకడమిక్ డైరెక్టర్ దయానంద మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

**సబ్బవరం, న్యూస్‌టుడే:** సబ్బవరం గ్రంథాలయంలో, సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లో, డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు.

**ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే :** ఎన్ఎస్‌టీఎల్ జరిగిన కార్యక్రమంలో సంచాలకులు వై.శ్రీనివాసరావు, సివిల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సీహెచ్‌వీఎస్ఎన్.మూర్తి, పాల్గొన్నారు.

**సింధియా, న్యూస్‌టుడే :** పారిశ్రామిక ప్రాంతం సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన రాజ్యాంగ ఆమోద దినోత్సవంలో జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, ప్రతినిధులు సిస్టర్లు ప్రేమ, జానీస్, గెసిల్లా, ఎన్ఎస్ఎస్ పీవోలు వై.అనసూయదేవి, సంధ్య, నదియా పాల్గొన్నారు.

**గోపాలపట్నం:** కొత్తపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి... కార్పొరేటర్ డి.వెంకటరమేష్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. హెచ్ఎం. రత్నమాల పాల్గొన్నారు. లక్ష్మీనగర్ మండల ప్రాథమిక పాఠశాల, 92వ వార్డు ఎస్సీటీసీ కాలనీలో జరిగిన కార్యక్రమాల్లో జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు భాస్కరరావు పాల్గొన్నారు.

**మల్కాపురం, న్యూస్‌టుడే :** జీవీఎంసీ 40, 61, 62వ వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములకలపల్లి ప్రకాష్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్.భాగ్యలక్ష్మి హాజరయ్యారు.

★ ప్రకాష్‌నగర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బండ వెంకటనారాయణకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మణరావు, సుధ పాల్గొన్నారు.

**పరవాడ, న్యూస్‌టుడే:** వాడచీపురుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కర్రి జగన్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

**వేపగుంట, న్యూస్‌టుడే :** విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీధర్ పట్నాయక్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వీరునాయుడు పాల్గొన్నారు.





సెయింట్‌ఆన్స్ కాలేజీలో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి, హాజరైన విద్యార్థినులు

Date : 27/11/2021 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

RNI.NO.APTEL/2017/73724

# సమాజహిత

SAMAJAHITHA TELUGU WEEKLY తెలుగు వారపత్రిక



## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా

# అంబేద్కర్ చిత్రపటాలు వితరణ

సమాజ హిత న్యూస్, విశాఖపట్నం : 72వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గుడిసె దేవానంద్ సూచనల మేరకు శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలను వితరణ చేశారు. విశాఖ పార్లమెంటరీ జిల్లా ఇన్‌ఛార్జి ములకలపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్ పాఠశాల ఉపాధ్యాయులకు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు, ప్రకాష్ నగర్ లైబ్రరీ సిబ్బందికి, మల్కాపురం పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లకు అంబేద్కర్ చిత్రపటాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.విజయ్ బాబు అడ్వకేట్, ఎస్సీ మోర్చా ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్, కట్ట పద్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎక్జిక్యూటివ్ మెంబర్, జాతీయ సేవా పథకం రాష్ట్రపతి అవార్డు గ్రహీత జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి పాల్గొని అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనసూయ దేవి, మల్కాపురం డివిజన్ బిజెపి నాయకులు ఎల్లబిల్లి వెంకటరావు, జనసేన నాయకులు నగేష్, బీజేపీ కార్యకర్తలు, పాఠశాలలు, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్ఐలు సురేష్,మహాలక్ష్మికి అంబేడ్కర్ చిత్రపటాన్ని ఇస్తున్న భాగ్యలక్ష్మి,ప్రకాష్

సాక్షి Sat, 27 November 2021
https://epaper.sakshi.com/c/64590875

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ప్రతి ఒక్కరు రాజ్యాంగ ఆదర్శాలను పాటించాలి

- జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి



ములగాద.న్యూస్99.నవంబర్26: భారత రాజ్యాంగ ఆదర్శాలైన సార్వభౌమాధికారం, సామ్యవాదం. లౌకిక రాజ్యం. ప్రజాస్వామ్యం. గణతంత్రత. న్యాయం. స్వేచ్ఛ. సమానత్వం. సౌభ్రాతృత్వం. న్యాయం. వ్యక్తి ఆత్మ గౌరవం. ఐక్యత. సమగ్రత తదితర సూత్రాలను అంతా పాటించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వ హించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... రాజ్యాంగం దేశ మౌలిక చట్టమని. దానిని అంతా గౌరవించాలని. దానిని రచించిన డా బి.ఆర్. అంబేద్కర్ తదితర రాజ్యాంగ నిర్మాతలు మనకు స్ఫూర్తి ప్రదాతలని అన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అధ్యక్షత వహించగా సమావేశంలో జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులు వై అనసూయా దేవి. వి అంజలీదేవి. సంధ్య నదియ. కాలేజి. ప్రోగ్రం కో- ఆర్డినేటర్ కీర్తి లూలూస్, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానిస్, అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా ప్రకాష్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ కు డా బి.ఆర్. అంబేద్కర్ చిత్రా పటాన్ని బహుకరించి సన్మానించారు. ములకలపల్లి ప్రకాష్ మాట్లాడుతూ...మహిళలు రాజకీయాలలో, సామాజిక రంగంలో లో చురుకుగా పాల్గొన్నందుకు డా బి ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన స్వేచ్ఛ సమానత్వాలే కారణం అన్నారు. సమావేశంలో విజయ్ బాబు. వెంకట్రావ్, ఎడ్వకేట్ నగేష్, మూర్తి, పద్మ తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలకు ప్రకాష్ చేతల మీదగా బహుమతులను అందించారు. అంబేద్కర్ చిత్ర పటాల బహుకరణ ప్రకాష్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ములకల పల్లి ప్రకాష్ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలను సెయింట్ ఆన్స్ కళాశాలలో . త్రినాధపురం ప్రాథమిక పాఠశాలలో, మల్కాపురం బ్రాంచి లైబ్రరీలో, మల్కాపురం పోలీస్ స్టేషన్ లో అందజేసారు. అంబేద్కర భావాలను అమలు చెయ్యాలని, రాజ్యాంగ ఆదర్శాలపై ప్రచారం. చెయ్యమని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ప్రకాష్ తో పాటు వెంకట్రావ్, భాగ్యలక్ష్మి, లైబ్రేరియన్ మోహన్, స్కూలు టీచర్లు, ఎస్.ఐ సురేష్ కుమార్, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు. ఈ మొత్తం కార్యక్రమాలను ప్రకాష్ సమన్వయం చేసారు.

## 27th nov 2021:

Dr. Durgabai Deshmukh Centre for women studies , AU conducted a Training to the volunteers of Anti- Human Trafficking Club of st. Ann's College affiliated to Andhra University at AU on 27th November 2021. Prof. V. Krishna Mohan sir, Registrar of Andhra University graced the occasion as chief guest. Prof PVGD Prasad Reddy sir , Vice-chancellor of Andhra University acted as the chief guest for " Ride for change " event. Dr. P. Usha garu and Swanthana NGO conducted the programme. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, along with other Social activists and Lecturers taken part in the event. 10 student volunteers participated in this programme from st. Ann's College.








ST. ANN'S COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University


























ST. ANN'S COLLEGE FOR WOMEN

**29th NOVEMBER 2021:**

NSS Team of St. Ann’s college congratulated the st. Ann's College participation in Anti Human Trafficking Club Training programme. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, acted as the Mentor in this training programme.













# మానవ అక్రమ రవాణా నివారణ క్లబ్ లను బలోపేతం చెయ్యాలి...

## ఆంధ్ర విశ్వవిద్యాలయ మహిళా అధ్యయన కేంద్ర డైరక్టర్ డా పి ఉష..



మానవ అక్రమ రవాణాలో దేశంలో ఆంధ్రప్రదేశ 2వ స్థానంలో ఉందని. ఇది చాలా ఆందోళనకరమైన విషయమని ఆంధ్ర విశ్వవిద్యాలయ మహిళా అధ్యయన కేంద్ర డైరక్టర్ డా పి ఉష అన్నారు. అక్రమ రవాణా వల్ల మహిళలు, చిన్నారులు లైంగిక దోపిడికి, మగవారు అవయవ దోపిడికి గురి అవు తున్నారని. ఈ మానవ అక్రమ రవాణను నిరోధించ డానికి యువత ముందుకు రావాలని అన్నారు.

కార్యక్రమంలో విశాఖ పారిశ్రామిక ప్రాంతం నుండి సెయింట్ ఆన్స్ కళాశాలకు చెందిన 10 మంది విద్యార్థినులు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి నాయకత్వంలో విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో . వీరందరిని డా పి ఉషా ఆంధ్ర విశ్వవిద్యాలయా రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ అభినందించారు. అనంతరం సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినిలు ఆంధ్ర మానవ అక్రమ రవాణా నివారణకై చేసిన విశ్వవిద్యాలయాలు ర్యాలీలో పాల్గొన్నారు,

epaper.eenadu.net

## మానవ అక్రమ రవాణా అరికట్టాలి

సింధియా, న్యూస్‌టుడే : మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం సెయింట్ ఆన్స్ కాలేజీ వద్ద నిర్వహించిన అవగాహన పాదయాత్రను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. మానవ అక్రమ రవాణా వల్ల మహిళలు, చిన్నారులు లైంగిక దాడికి, పురుషులు అవయవాల దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏయూలో జరిగిన ర్యాలీకి బయలుదేరి వెళ్లారు. వాలంటీర్ల స్ఫూర్తిని ఏయూ ఆచార్యులు డాక్టర్ పి.ఉష, వి. కృష్ణమోహన్ తదితరులు అభినందించారు.




పాదయాత్రలో పాల్గొన్న సెయింట్‌ఆన్స్ వాలంటీర్లు

స్మా.ట్.. గెడ్.. విద్యా.రులకు .శిక్షణ

Date : 29/11/2021 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM CITY ) PageNo : 03

సాక్షి
విశాఖ సిటీ
సోమవారం । 29 । నవంబర్ । 2021

## క్లుప్తంగా...

# మానవ అక్రమ రవాణా నివారణకు చర్యలు




కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి

మల్కాపురం: మానవ అక్రమ రవాణాలో దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉండడం ఆందోళన కర విషయం అని జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణా చర్యలను వ్యతిరేకిస్తూ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులతో ఆదివారం ర్యాలీ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ అక్రమ రవాణా వల్ల మహిళలు, చిన్నారులు లైంగిక దోపిడికి, పురుషులైతే అవయువాల దోపిడీకి గురవుతున్నారన్నారు. మానవ అక్రమ రవాణాను నిరోధించడానికి యువత ముందుకు రావాలన్నారు.

సాక్షి
Mon, 29 November 2021
https://epaper.sakshi.com/c/64631328